# అగ్గి పుల్ల ఏమిటో !

పల్లవి : అసలేమిటో అసలేమిటో - అసలేమిటో నాకర్థం కాదు
అగ్గి పుల్ల ఒక ఆదర్శ పాఠ్యాంశమా !
అగ్గి పుల్ల ఒక ఆదర్శ పాఠ్యాంశమా !
అసలేమిటో అసలేమిటో - అసలేమిటో నాకర్థం కాదు
అగ్గి పుల్ల ఒక సిసిఇ పాఠ్యాంశమా !
అగ్గి పుల్ల ఒక సిసిఇ పాఠ్యాంశమా ! ..అసలేమిటో..

చరణం: పేజీలు అన్నీ - రంగులే రంగులు
బొమ్మల్నీ చూస్తే - మనసే రంజిల్లు
శీర్షికలు అన్నీ - పెద్దవే సైజులు
టేబుళ్ళను చూస్తే - బ్లాంకులే బ్లాంకులు
కానీ.... మ్యాటర్ మారింది రూటూ
కంటెంటుకు ఎక్కడ చోటు ..అసలేమిటో..

చరణం: బాక్స్‌లో ఐటమ్స్ - భేషుగ్గా ఉన్నాయి
భావనల జాబిత - భలే బాగుంది
ముందు మాట వెనక మాట - మురిపిస్త ఉంది
టైటిళ్ళు ట్యాగులన్నీ - కేకే పెట్టించాయి
కానీ.... కితకితలెట్టే కంటెంటూ
పాఠం మాత్రం డిఫరెంటు ..అసలేమిటో..

చరణం: అగ్గిపుల్ల అంశాలు - అనవసరంగ ఉన్నాయి
నిప్పు ఆర్పేఅంశాలు - కాస్త బాగున్నాయి
ప్రశ్నలలో కొన్ని - తలతిక్కగ ఉన్నాయి
యాక్టివిటీలు కొన్ని - ఎకసెక్కెంగున్నాయి
కానీ.... పాఠం అయ్యింది లెంతూ
ఎప్పుడు అవుతుందో స్టెంతూ ..అసలేమిటో..

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

రచన
వి.నాగమూర్తి

(అగ్గిపుల్ల పాఠ్యాంశ రచన కు వచ్చిన అభినందన, విమర్శలు, మిశ్రమ స్పందన గమనించిన తర్వాత ఓ రోజు నిద్రపోతుంటే కల వచ్చింది. ఇదే రకంగా నాలుగైదు పాఠాలు వ్రాస్తే మిత్రులందరూ నా పాఠాల గురించి పై విధంగా భావిస్తారేమో! అన్నట్లు. ఆ విమర్శలే నాకు స్ఫూర్తి కలిగించాలని నాకు నేనుగా నా పాఠ్యాంశంపై వ్రాసుకున్న సరదా గీతం. ఇది ఎవరినీ ఉద్దేశించినది కాదు. సిసిఇ ఒక మంచి విధానము. దాని గురించి మంచి అవగాహన కల్గించుకొని మంచి రచనలు చేయడానికి నా వంతు ప్రయత్నం చేయగలను. తొలి సారి చేసిన ప్రయత్నం కనుక కాస్త అక్కడక్కడా మిత్రుల అంచనాలను చేరుకోలేక పోయాను. మిత్రులు కొందరు ఇచ్చిన సూచనల లోని వాక్యాలనే పాటలో చేర్చడం జరిగినది. సర్వదా నాకు సూచనలు చేస్తున్న మిత్ర బృందానికి ధన్యవాదములు. త్వరలోనే మారిన అగ్గి పుల్లను మీ ముందుకు తీసుకు వచ్చి శభాష్ అనిపించుకుంటానని తెలియజేస్తున్నాను.)